మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

- ఆధునిక భారత నిర్మాత కు కరీంనగర్ కాంగ్రెస్ ఘన నివాళి

కరీంనగర్: మే 21 (తెలంగాణ వాణి) దేశానికి కంప్యూటర్, టెలికాం,ఐటీ విప్లవాన్ని పరిచయం చేసిన దార్శని కుడు,పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన యువనేత,మాజీ ప్రధాన మంత్రి భారతరత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సంద ర్భంగా కరీంనగర్ అర్బన్ డీసీసీ కార్యాలయంలో గురువారం ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, కార్పొరేటర్లు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ,అనుబంధ సంఘాల నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించా రు.ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడు తూ21వ శతాబ్దపు భారత దేశాన్ని ఊహించి,దానికి పునాదులు వేసిన మహనీ యుడు రాజీవ్ గాంధీ 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించి,దేశ భవిష్యత్తును యువత చేతుల్లో పెట్టారు. పంచాయతీరాజ్ చట్టం ద్వారా మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేశారు.దేశంలో ఐటీ,టెలికాం రంగాలకు ఆయనే ఆద్యుడు. ఈ రోజు మనం చేతిలో పట్టుకున్న మొబైల్,ఇంట్లో ఉన్న కంప్యూటర్ రాజీవ్ దూరదృష్టికి నిదర్శనం"అని కొనియాడారు."శాంతి,సమైక్యత,అభివృద్ధి కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన అమరజీవి రాజీవ్ గాంధీ ఆశయాల సాధన కోసం,రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోంది.నేటి యువత రాజీవ్ ఆలోచనలను,త్యాగా న్ని స్ఫూర్తిగా తీసుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలి"అని పిలుపు నిచ్చారు.అనంతరం నాయకులు,కార్యకర్తలు 2 నిమిషాలు మౌనం పాటించి రాజీవ్ గాంధీకి శ్రద్ధాంజలి ఘటించారు.కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 'సేవా కార్యక్రమాలు: వృద్ధుల,వికలాంగుల హాస్టల్‌లోపండ్లు,బ్రెడ్, బిస్కెట్లు పంపిణీ చేశారు. రాజీవ్ నగర్‌లో విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి,అనంతరం చిన్న పిల్లలకు పండ్లు, బిస్కెట్లు,స్వీట్లు,పేదలకు పంపిణీ చేశారు.రాజీవ్ చౌక్‌లో చల్ల పాకెట్ల పంపిణీ చేశారు.వీరబ్రహ్మేంద్ర వృద్ధా శ్రమంలో అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు.నాకా, మౌలానా ఆజాద్ కలాం చౌరస్తాలో చల్ల ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేకర్, ఆర్ జేపీఎస్ చైర్మన్ మడుపు మోహన్,కార్పొరేటర్లు వరాల నర్సింగ్,జగన్ రెడ్డి,గంట శ్రీనివాస్,మాజీ కార్పొరేటర్లు గంట కళ్యాణి,చదగొండ సరళ,సరిళ్ల ప్రసాద్,మాచర్ల ప్రసాద్,మర్రరాజు కంకణాల అనిల్,ఇమ్రాన్ ఘని,పెంట శేఖర్,శ్రీనివాస్ పహాడ్,మైనా ర్టీ సెల్ ప్రెసిడెంట్ హైమద్, కవిల్,మాధవ్,పాషా,వసీం, అరుణ్,అశోక్,దివిజన్, మండల అధ్యక్షులు రామ్ రెడ్డి,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం :సీపీ గౌస్ ఆలం

- శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి.

- రాత్రి,పగలు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశం

- కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ నెలవారీ నేర సమీక్షా సమావేశం

కరీంనగర్:మే 21 (తెలంగాణ వాణి ప్రతినిధి) కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి,శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అధికా రులు పనిచేయాలని పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం ఆదేశించారు.గురువారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సీపీ గౌస్ ఆలం అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం సుదీర్ఘంగా నిర్వహించబ డింది.ఈ సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పెండింగ్ కేసుల వైరీలను సమర్పించి,కేసుల పురోగతిని వివరించారు.ఈ సందర్భంగా సీపీ గౌస్ ఆలం మాట్లాడుతూ అధికా రులకు పలు కీలక సూచన లు,ఆదేశాలు జారీ చేశారు:పెండింగ్ కేసుల సమీక్ష: 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు,ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల స్థితిగతులను సమీక్షించారు. ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు,పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు.రైతులకు ఇబ్బందులు లేకుం డా చూడాలి:వరి,మొక్కజొ న్న కొనుగోలు కేంద్రాల వద్ద రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఎలాంటి ఇబ్బందు లు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.?విజిబుల్ పోలీసింగ్ & పెట్రో లింగ్:నగరంలో 'విజిబుల్ పోలీసింగ్' స్పష్టంగా కనిపిం చాలని,రాత్రి పగలు తేడా లేకుండా పెట్రోలింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించా లన్నారు.డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలన్నారు.రౌడీషీటర్లపై నిఘా -- ఆకస్మిక తనిఖీలు:రౌడీ షీటర్లు,సస్పెక్ట్ షీటర్ల కదలికలపై ఎప్పటిక ప్పుడు నిఘా ఉంచాలని,వారి ఇళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.?హోటళ్లు,లాడ్జీలలో కఠిన నిబంధనలు:ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటళ్లు,లాడ్జీలలో సరైన గుర్తింపు కార్డులు,ఫోన్ నంబర్లు సరిచూసుకున్న తర్వాతే గదులు అద్దెకు ఇవ్వాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.నేపాలీ కార్మికుల వివరాల నమోదు:ఇటీవల జరిగిన నేపాలీ ముఠాల ఘటనలను దృష్టిలో ఉంచుకుని,కరీంన గర్ కమిషనరేట్ వ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న 1000 మందికి పైగా ఉన్న నేపాలీల వివరాలను పోలీస్ స్టేషన్ల వారీగా రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు.బ్యాంకులు,జ్యువలరీ షోరూ మ్‌లలో సెక్యూరిటీ ఆడిట్: బ్యాంకులు,జ్యువలరీ వ్యాపార సంస్థల్లో సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించి,భద్రతా ప్రమాణాలపై తగు సూచనలు చేయాలని,నిర్లక్ష్యం వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకో వాలని సూచించారు.ప్రత్యేక డ్రైవ్‌లు & ప్రజల్లో అవగాహన: డ్రంక్ అండ్ డ్రైవ్,నంబర్ ప్లేట్ లేని వాహనాలపై 'సాథాబంధీ' కార్యక్రమాలు నిర్వహించాల న్నారు.కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ద్వారా గ్రామాలు, వార్డులను సందర్శించి ప్రజలతో మమేకం కావాల ని,సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.మహిళా సిబ్బందికి బ్లూ కోల్ట్స్:మహిళా పోలీస్ సిబ్బందికి 'బ్లూ కోల్ట్స్' విధులను కేటాయించాలని అధికారులను ఆదేశించారు.ఐక్రీడ్ పండుగ వేళ అప్రమ త్తత:రానున్న బక్రీద్ పండుగ ను పురస్కరించుకుని పశువు ల అక్రమ రవాణా జరగకుం డా చూడాలని,ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలె త్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.సీసీ కెమెరాల నిఘా: కమిషనరేట్ వ్యాప్తంగా మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేయాలని, ఇదివరకే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచే సేలా చూడాలని,వాటి జియో-ట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశిం చారు.ఈ సమావేశంలో ట్రైని ఐపీఎస్ సోహం సునీల్, అడిషనల్ డీసీపీ వెంకట రమణ,ఏసీపీలు శ్రీనివాస్, వేణుగోపాల్,శ్రీనివాస్ జి, విజయకుమార్,వెంకట స్వామి,వి.మాధవి,సతీష్, ప్రతాప్ లతోపాటు కమిషన రేట్ పరిధిలోని సీఐలు,ఎస్ఐ లు

ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థుల

భవిష్యత్తుకు పట్టుకొమ్మలు

- ప్రవేశాలు పెంచుదాం.

- ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహణ.

కరీంనగర్ రూరల్:మే 21 (తెలంగాణ వాణి)టీపీపీపీ --ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ టీచర్లు,మదర్ కమిటీ సభ్యులతో అవగా హన సమావేశం నిర్వహిం చారు.అంగన్వాడీ కేంద్రాల నుండి ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ పాఠశాలలకు విద్యా ర్థులు సాఫీగా మారేలా చేయ డం,పాఠశాలల్లో తల్లిదండ్రు ల్లో బాధ్యతాభావం పెంపొం దించడం,పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారి చేరిక మరి యు నిలుపుదల పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో అవగాహన ర్యాలీ కూడా నిర్వహించారు.అంగన్వాడీ కేంద్రాలు,ప్రీ ప్రైమరీ మరియు ప్రైమరీ పాఠశాల మధ్య బలమైన అనుసంధానం ఏర్పడేలా ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిం చారు.ప్రతి చిన్నారి తప్పని సరిగా పాఠశాలలో చేరి నిరంతర విద్యను కొనసాగిం చాలని సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా ఎంఈఓ ఎనుగు ప్రభాకర్ రావు మాట్లాడుతూ,"విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు పట్టుకొమ్మల వంటివి. ప్రభుత్వ పాఠశాల ప్రవేశాలను పెంచుదాం.ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ సమావేశం మరియు ర్యాలీ కార్యక్రమంలో తల్లిదండ్రులు,ఉపా ధ్యాయులు,గ్రామ ప్రజల్లో విద్యపై మరింత చైతన్యం కలిగించాయి.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు,సత్యప్రకాశ్, చంద్రకళ,సిఆర్పి మధు, ముగ్గురు అంగన్వాడీ టీచర్లు మరియు మదర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇందిరా నగర్ మసీదులో

ఇస్లామిక్ సమ్మర్ క్యాంప్ ముగింపు

- ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల అందజేత

ఖమ్మం, మే, 21: గడిచిన నెల రోజులపాటు నగరంలోని ఇందిరానగర్ (ఏక్ మినార్) మసీదులో నిర్వహించిన ఇస్లాం వేసవి ప్రత్యేక శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఇందులో విద్యార్థులకు వజూ, నమాజ్ పద్ధతులను ఆచరణాత్మకంగా నేర్పి, అందులో చదవే సూరాలను కంఠస్థం చేయించారు. ఈ సందర్భంగా మసీదు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో వేసవి శిబిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. మొదటి బహుమతి దక్కించుకున్న ఎన్కు అర్షన్ కు సైకిల్ అందజేయగా, రెండో బహుమతి ఎన్కు అర్బాన్ కు రూ. 2 వేలు నగదు, మూడు, నాలుగు బహుమతులు కింద సాద్ అమీన్, ఆఖిబ్ లకు రూ. 1000ల నగదు అందజేశారు. వేసవి శిబిరం లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను మసీదు కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏక్ మినార్ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ అలీ, ఉపాధ్యక్షుడు యాఖుబ్ పాషా, కార్యదర్శి గౌసుద్దీన్, ఇమామ్ - ఖతీబ్ హాఫిజ్ మహ్మద్ అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో బాలిక మృతి

తల్లాడ, మే 21 (తెలంగాణ వాణి): విద్యుత్ షాక్ తో ఓ చిన్నా రి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మంపాటి కార్తిక (8) అనే చిన్నారి.. నారాయణపురం గ్రామంలోనీ యాదవుల బజారులో వారి ఇంటి పక్కన ఓ బిల్డింగ్ నిర్మాణంలో ఉంది. నిర్మాణంలో ఉన్న బిల్డింగ్ వద్దకు ఆటలు ఆడుకోవడానికి వెళ్లిన ఆ చిన్నారి ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లను తాకింది. దీంతో తీవ్రంగా గాయపడిన చిన్నారిని 108 వాహనం ద్వారా వైరాలోనీ ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.అప్పటికే ఆ చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.వారి స్వగ్రహం వైరా మండలం పుణ్యపురం గ్రామం ఆ చిన్నారి తండ్రి కొంతకాలం క్రితం చనిపోవడంతో బతుకు దెరువు కోసం తల్లాడ లోని నారాయణపురం గ్రామం యాదవుల బజార్లో ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు.ఆ తల్లి ఓ హోటల్ లో పనిచేస్తూ కుమారుడు,కుమార్తెను ఇద్దరి పిల్లల్ని చదివిస్తూ జీవనం కొనసాగిస్తుంది.ఇంతలోనే ప్రమాదవశాత్తు ఆ చిన్నారి చనిపోవడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి...

పెద్దమ్మ అందరినీ చల్లంగా చూడమ్మా:జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల:మే 21:(తెలంగాణ వాణి) పెద్దమ్మ తల్లీ అందరినీ చల్లంగా చూడమ్మా అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు జువ్వాడి కృష్ణారావు వేడుకున్నారు.గురువారం కోరుట్ల నియోజక వర్గం మల్లాపూర్ మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగిన పెద్దమ్మతల్లి జాతర మహోత్స వంలో పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయ కులు జువ్వాడి కృష్ణారావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండా లని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాట్ల సోమయ్య,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి,ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి, కోటగిరి నందు,మరిపెల్లి మల్లయ్య పుష్,సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భారత దేశంలో కంప్యూటర్

విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ

- రాజీవ్ వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.

కోరుట్ల/మెట్ పల్లి:మే 21:(తెలంగాణ వాణి) భారత దేశంలో కంప్యూటర్ విప్లవా నికి ఆద్యుడు భారత మాజీ ప్రధాన మంత్రి దివంగత రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో గురువారం రాజీవ్ గాంధీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ భారత దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించి కంప్యూటర్ విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీదే అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కొనియాడారు.అనంతరం మెట్ పల్లి పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మెట్పల్లి పట్టణం,మల్లాపూర్ మండలం లోని కాంగ్రెస్ కార్యాలయాల్లో రాజీవ్ గాంధీ సంస్మరణలకు హాజరై అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల వసంత గంగాధర్,మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్,కోరుట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వన్నెల అంజిరెడ్డి,మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి అంతడ్పుల పుష్పలత నర్సయ్య,మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మెట్ పల్లి పట్టణ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రైసుద్దీన్, రాజేందర్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి,మల్లాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్లసోమయ్య,ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి,కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి,నల్ల,లక్ష్మణ్, గౌండ రాజేందర్,ఎండి ఐమాల్,మరిపెల్లి మల్లయ్య, సిరిపురం రవీందర్,ఆయా గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు,వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు తదితరులు హాజరయ్యారు.

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల

సైదాపూర్ మే 21(తెలంగాణ వాణి) సైదాపూర్ మండలం రాయికల్ గ్రామంలో(ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని గురువారం రాయికల్ గ్రామం లో హై స్కూల్ ప్రధానోపాధ్యా యురాలు అనిత రాణి,అ న్నారు.ఈ సంవత్సరం మా స్కూల్ విద్యార్థుల సంఖ్య పెంచుకొని మంచి రిజల్ట్ సాధించామని,ఇక ముందు కూడా తల్లిదండ్రులు గ్రామస్థు లు గ్రామ సర్పంచ్ చాడ అఖిల ప్రకాష్ వార్డు మెంబర్లు మరియు స్నేహితులు అందరు సహకరిస్తే అద్భుతాలు చేయగలము అన్నారు, సర్పంచ్,పంచాయితీ కార్య దర్శి జెల్లి కిరణ్ అందరి సహకారంతోనే రాయికల్ గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిద్దాం అన్నారు,అంగన్ వాడి టీచర్లు జలమ్మ,కౌసల్య,రాధ,తయాలు,ఆశాలు,తల్లులతో సమావేశం నిర్వహించిన అనంతరం గ్రామ పంచాయితీ సర్పంచ్ చాడ అఖిల ప్రకాష్ అందరం కలిసి రాయికల్ ఊరు నుండి విద్యార్థిని విద్యార్థులు ప్రైవేట్ బడులకు పోకుండా నివారించి రాయికల్ లోనే చదవాలి అన్నారు, ముఖ్య అతిథిగా వచ్చిన గడప రాజు స్నేహ రాష్ట్ర కో - కన్వీనర్ మాట్లాడుతు అక్షరం, ఆరోగ్యం,ఆర్థికం,ఆత్మగౌరవం అనే ఈ నాలుగు ప్రతికూలతలు క్రమశిక్షణతో చదివి గురువులు చెప్పిన దాన్ని శ్రద్ధగా విని మీ అమ్మ నాన్నలు మీ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకొని సదివిస్తున్నారు,మీరు ఇప్పు డు కష్టపడితే ముందు భవిష్యత్తులో ఒక డాక్టర్, ఇంజనీర్,ఐపీఎస్,ఐఏఎస్, టీచర్,బిజినెస్ మాన్,ముఖ్య మంత్రి,ప్రధానమంత్రి, రాష్ట్రపతి,ఏదైనా అయ్యే సత్తా మీలో ఉంది,అందుకే బాగా చదవండి అన్నారు